విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 27 అక్టోబరు 2024 8 పేజీలు

నిర్వాసితుల జీవితాలతో ఆటలా..!

- తరతరాలుగా ఉన్న వారు ప్యాకేజీలకు అనర్హులా
- సర్వేల విషయంలో అధికారుల నిర్లక్ష్యం
- నిర్వాసితులను నిండా ముంచారు
- ప్రతి నిర్వాసితునికి న్యాయం చేయకపోతే పోరాటం
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య హెచ్చరిక

విశాలాంధ - వేలేరుపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెన్నెముకైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న విలీన మండలాల్లోని వేల కుటుంబాల నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు, అధికారులపై సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు, స్థానిక నిర్వాసితులతో కలిసి తహ శీల్దార్ కార్యాలయం ముందు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా నిర్వాసితులకు మాత్రం న్యాయం జరగటం లేదన్నారు. సుమారు పది సంవత్సరాలుగా సర్వేలు చేయటం వాటిని సరి చేయడంతోనే నిర్వాసిత జీవితాలు గడిచిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఏళ్ళు గడచినా ఇప్పటికి స్పష్టమైన అర్హుల జాబితా తయారు కాలేదన్నారు. స్థానిక ఆధారాలు ఉన్నప్పటికీ కుంటి సాకులు చూపిస్తూ నిర్వాసిత కుటుంబాలను అనర్హుల జాబితాలో చేర్చడం సరైన చర్య కాదన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నష్టపోతున్న ఇంటి విలువలు, పునరావాస ప్రాంతంలో ఇల్లు నిర్మించడం ఇవన్నీ కూడా ప్రభుత్వం బాధ్యత కలిగిన వ్యక్తులతో సర్వేలు చేయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇష్టానుసారంగా సర్వే చేసి పదే పదే వాటిని రీ సర్వేలు చేసి నిర్వాసితుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారా అని ▶మిగతా 2లో..

కదిలిన యంత్రాంగం

- ఈఎస్ఐ ఆసుపత్రి అంశంపై దిగివచ్చిన సూపరింటెండెంట్
- 28న విజయవాడలో సమావేశం
- ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించే వరకు పోరాటం
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి: ఈ ఎస్ఐ ఆసుపత్రి లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, ఆసుపత్రిలో సిబ్బందిని పెంచాలని, సూపరింటెం డెంట్‌ను బదిలీ చేయాలని కోరుతూ సీపీఐ , జట్ల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24న ఈ ఎస్ ఐ ఆసుపత్రి ను పరిశీలించింది. అనంతరం విజయవాడ ఈ ఎస్ ఐ డైరెక్టర్ వడ్డే ఆంజనేయులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని మొత్తం ఆసుపత్రిని ప్రక్షాళన చేపట్టారు. 25న ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ల సమావేశం జరిగింది. ప్రతిరోజు అందరూ వుండాలని, 200 మంది సిబ్బందిని నియ మించాలని డాక్టర్లను కోరారు. ఆసుపత్రి నిర్వహణ పై 28 న విజయ వాడలో డైరక్టర్‌తో సమావేశం జరపనున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వేలాది మంది కార్మికులు వైద్యం కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారని, ఆసుపత్రి లో మెరుగైన వైద్యం, సౌకర్యాలు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలందించేవరకు పోరాటం చేస్తామని హెచ్చరిం చారు. ఈఎస్ఐ డైరెక్టర్ స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల్లో ఏపీ ప్రథమస్థానం

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని త్రిపుర గవర్నర్ ఎం. ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం లో ఏర్పాటుచేసిన ఆక్వా ఎగ్జిబిషన్ ను శనివారం త్రిపుర గవర్నర్ పరిశీలించి, స్థానిక మత్స్య రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఆక్వా కల్చర్ అభివృద్ధికి మంచి అనువైన పరిస్థితులు ఉన్నాయన్నారు. త్రిపుర రాష్ట్రానికి కూడా ఈ ప్రాంతం నుండి ప్రతీ రోజు ▶మిగతా 2లో..

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర - సీతానగరం/రాజానగరం: నాయకులు, అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాజమహేంద్ర వరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి రామానాయుడు, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లా రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి , మద్దిపాటి వెంకట రాజు గారు, ఎస్పీ కిషోర్, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అన్ని శాఖలను నిర్వీర్యం చేసి అధికారులను భాగస్వామ్యం చేసి, ప్రజలను ఇబ్బంది పెట్టారని అన్నారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగితే నష్టపోతామని పోరాడామని కానీ అంతకంటే ఎక్కువ నష్టం 2019-24 కాలంలో గత ప్రభుత్వ పాలనలో జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచనలు ప్రజల వద్దకు తీసుకెళ్లేలా అందరం కలిసి పనిచేద్దామని తెలిపారు. మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ఉచిత ఇసుక విధానంలో ఉన్న సమస్యలను రెండు, మూడు రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ▶మిగతా 2లో..

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కాకినాడ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలని కాకినాడ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశం మందిరంలో ప్రజా ఫిర్యాదులపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భావన, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు వచ్చిన ▶మిగతా 2లో..

ఫెర్రీ రేవు నిర్వహణలో నిబంధనలకు తూట్లు

- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- రాత్రి వరకు రాకపోకలు

విశాలాంధ్ర-నరసాపురం : మాధవాయపాలెం ఫెర్రీ రేవు నిర్వహణ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. రాత్రి వరకు గోదావరి నదిపై రాకపోకలు నిర్వహించి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. అధికారులు అండదండలతోనే ఫెర్రి నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గోదావరి నదిపై ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఫెర్రి రాకపోకలు నిర్వహించవలసి ఉంది. ఫెర్రిపై ప్రయాణించే ప్రయాణికుల సేఫ్టీ కూడా పాటించాల్సి ఉంది. టిక్కెట్లు ధరలు కూడా ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే విక్రయించవలసి ఉంది. వీటన్నింటికీ విరుద్ధంగా ఫెర్రి నిర్వహణ జరుగుతోంది. రాత్రి 9 గంటల వరకు కూడా గోదావరి నదిపై రాకపోకలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో గోదావరి ప్రవాహం ఉధృతంగా వున్న సమయంలో ప్రయాణికులు భయాందోళ నకు గురవుతున్నారు. ప్రయాణికులకు సేఫ్టీకిట్స్ ఇచ్చిన దాఖలు లేవు. ఫెర్రీలో సేఫ్టీకిట్స్ పూర్తి స్థాయిలో లేవని విమర్శలు వినబడుతున్నాయి ప్రయాణికుల నుంచి టిక్కెట్ ధరలు కూడా అధిక మొత్తంలో విక్రయిస్తున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకే అమ్మడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు. మండల పరిషత్ పరిధిలోకి వచ్చిన మాధవాయిపాలెం ఫెర్రి నిర్వహణ పై పర్యవేక్షణ కరువైందని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఫెర్రి నిర్వాప ాకులు యథేచ్ఛగా ప్రయాణికుల పట్ల దోపిడీ విధానాన్ని కొనసాగిస్తున్నారని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షించి రేవు నిర్వాహణను గాడిలో పెట్టి ప్రయాణికులకు ఇక్కట్లు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతి కార్యకర్తకు పార్టీ సభ్యత్వం ఓ భరోసా

విశాలాంధ్ర -నూజివీడు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నాడు నూజివీడులో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పార్థసారథి

మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల ప్రతీ ఒక్కరికీ గౌరవం, ఆత్మస్థైర్యం ఉంటుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగివున్న ప్రతీ కార్యకర్తకు సామాజిక,సంక్షేమ పరంగా అనేక ప్రయోజనాలు పొందవచ్చు అని అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వమున్న కార్యకర్తకు భీమా సౌకర్యం కూడా వర్తిస్తుందని తెలియజేసారు త్వరలో రూ200 కోట్లతో అన్ని సదుపాయాలు కలిగిన మామిడి మార్కెట్ ను నూజివీడులో ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి జగదీష్, నాగరాజు, నూజివీడు మున్సిపల్ తెలుగుదేశం ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రీ సర్వే రెవిన్యూ గ్రామ సభలు

విశాలాంధ్ర- పాలకోడేరు : మండల వ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వే రెవిన్యూ గ్రామసభ శనివారం పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామ సచివాలయం వద్ద ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు గ్రామ సర్పంచ్ కుక్కల లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. రెవిన్యూ సభకు విచ్చేసిన మండల తహసిల్దారు నదుంపల్లి భారతి

విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రెవిన్యూ పరంగా పరిష్కారం కాని సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కరించడానికి వీలవుతుంద న్నారు. రెవిన్యూ పరంగా ఏమైనా ఇబ్బందులుంటే తమ అర్జీలను ఈ సభ ద్వారా అందజేయాలన్నారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈ సభ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ పరంగా శాయశక్తుల కృషి చేస్తామన్నారు. గ్రామ సర్పంచ్ కుక్కల లక్ష్మీ మాట్లాడుతూ దీర్ఘకాలంగా రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం నిర్వహించే ఈ రీ సర్వే కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో మండల రెవెన్యూ అధికారి కె. రాఘవ మూర్తి రాజు, మండల సర్వేయర్ సిహెచ్ శ్రీనివాసరావు, సచివాలయ సెక్రెటరీ నాగేంద్ర, గ్రామ రెవిన్యూ అధికారి సంధి కుమార్ రాజు, గ్రామ సర్వేయర్ ఎ. అనూష, సచివాలయ సిబ్బంది, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కెఆర్‌లో సెంట్రల్ జోన్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర -భీమవరం: రెండు రోజులపాటు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే జె ఎన్ టి యు కె సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ ల్, నెట్ బాల్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను కళాశాల ఉపాధ్యక్షులు ఎస్.వి.రంగ రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల కమిటీ కన్వీనర్ డాక్టర్ పి.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ బాస్కెట్ బాల్‌కు 21 టీమ్స్, నెట్ బాల్‌కు పది టీమ్స్ హాజరయ్యారన్నారు. విజయవాడ లైలా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్, ఒంగోలు డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ అథారిటీ ప్రతినిధి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. నెట్ బాల్ కు వైజాగ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్‌కు చెందిన బి వెంకటేశ్వర్లు, పశ్చిమగోదావరి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డి.ఖాన్ హాజరయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ హరిమోహన్, జి.సారిక, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను సంరక్షించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్

విశాలాంధ్ర -భీమవరం: చిన్నారుల హక్కుల గురించి తెలియ చెప్పడంలో ప్రతి ఒక్కరు కీలకపాత్ర పోషించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ చింతలపూడి తెలిపారు. శనివారం డిఎన్ఆర్ కళాశాల సమావేశం హాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భీమవరం మండల సర్వీసెస్ ఆధ్వర్యంలో ది రైట్ ఆఫ్ ది చిల్డ్రన్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ నల్సా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమగోదా వరి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ చింతలపూడి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, డిఎల్ఎస్ఎ సెక్రెటరీ కం సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. యోహాన్ న్యూటన్, పోస్కో ఏడీజే సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ చింతలపూడి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలలు భవిష్యత్తు నిర్దేశికులుగా ఉంటారన్నారు. వీరి కొరకు రూపొందించిన చట్టాలపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతా మన్నారు. 1992లో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చట్టం ద్వారా బాల్య వివాహాలు, బాల కార్మికులను నిరోధించడానికి అమలు చేయడం జరిగింది అన్నారు. 1993 లో విద్యా హక్కు చట్టం, అలాగే 1996లో బాల కార్మిక వ్యవస్థ నిషేధిత చట్టాన్ని అమలులోనికి తెచ్చినట్టు పేర్కొన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బాలలకు మంచి వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలల వికాసం ఎంతో అవసర మని, ఆరోగ్యకరమైన వాతావరణంలో వారి సంర క్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ సెక్రెటరీ కం సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.న్యూటన్, పోస్కో ఏడీజే సోమశేఖర్, ఫోర్త్ ఏ డి జె డి.సత్యవతి సత్యవతి, టెన్త్ ఏ డి జె విజయదుర్గ, జ్యుడీషియల్ అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, భీమవరం ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి, జిల్లా కార్మిక శాఖ అధికారి ఏ.లక్ష్మి, డిఎన్ఆర్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ జి.పాండురంగరాజు, డిఎస్పిలు పాల్గొన్నారు.

కృషి చేయాలి

(1వ పేజీ తరువాయి)

దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తులు, పరిష్కరించినవి సంతృప్తికరంగా ఉన్నయా..లేవా, ఇంకా ఎన్ని అర్జీలను పరిష్కరించాలి, పరిష్కరించకపోవడానికి కారణాలు, అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రథమస్థానం

(1వ పేజీ తరువాయి)

20 లారీల వరకు ఆక్వా ఉత్పత్తులు దిగుమతి అవుతున్నా యన్నారు. ఈ ప్రాంతంలోని ఆక్వా రైతులను కలిసి ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులు, అధిక దిగుబడికి తీసుకుంటున్న చర్యలు, ఆక్వా రైతుల అనుభవాలను తెలుసుకున్నానన్నారు.

ఈ ప్రాంతంలోని భూములు ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉన్నాయ న్నారు. త్రిపుర రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా పరిశ్రమను ప్రోత్స హించేం దుకు చర్యలు తీసుకుంటున్నదని, ఇందుకోసం ప్రత్యేక చట్టాలు చేసిందన్నారు. త్రిపురలో అక్షరాస్యత జనాభాలో 97 శాతంగా ఉందన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ 11. 93 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తులతో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ కే.ఎస్. వి. నాగలింగాచార్యులు, ప్రముఖులు గారపాటి రామాంజనేయ చౌదరి (తపన చౌదరి), మాలతీ రాణి, ఎఫ్.డి. ఓ లు కే మంగారావు భార్గవి టి రవి. వివిధ శాఖల అధికారులు, వి ఎఫ్ ఏ లు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జీవితాలతో ఆటలా

(1వ పేజీ తరువాయి)

ప్రశ్నించారు. న్యాయం జరుగుతుందో లేదోనని అనేక ఏళ్లుగా నిర్వాసితులు మానసిక వేదనతో నలిగిపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో జగన్నాధపురం గ్రామానికి చెందిన 140 కుటుంబాలక ఇంటి వివరాలు లేకుండా పోయాయన్నారు. తరతరాలుగా తాతల కాలం నుండి ఇక్కడే జీవిస్తున్న వారు ఏ విధంగా అనర్హులో తెలపాలన్నారు. అనేకమార్లు అర్హత జాబితాలో వచ్చిన వారి పేర్లు ఇప్పుడు ఎందుకు రాలేదన్నారు. ఒక్క గ్రామంలోనే ఇన్ని పేర్లు తొలగిస్తే మండల మొత్తం మీద ఎన్ని కుటుంబాలకు అన్యాయం జరుగుతుందోనన్నారు. వెంటనే ప్యాకేజీలకు అర్హులైన జాబితాను బహిర్గతం చేయాలన్నారు. . అనంతరం స్థానిక తహసీల్దార్ డి వి సత్యనారాయణకు నిర్వాసితుల సమస్యలు తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు, వీరయ్య, మడివి కామయ్య, దేశమ్మ, విజయ బుట్టాయిగూడెం మండలం నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు గ్రామాభివృద్ధికి పోటీ పడండి

విశాలాంధ్ర - పెంటపాడు : ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామాభివృద్ధిలో పోటీపడాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం

పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న తగాదాల ద్వారా అభివృద్ధికి ఆటం కం కలిగించవద్దని,అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడినా సహించేది లేదన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ నిధులు దారి మళ్లించడం కారణంగా ప్రజా ప్రతినిధులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలారన్నారు. ముందుగా త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని దీనికి స్థానిక నాయకులందరూ సహకారం అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, తహసీల్దార్ ఏడిద శ్రీనివాస్, ఇంచార్జ్ డిఎల్‌పిఓ బాలాజీ, వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఉమ్మడి పార్టీల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఊరికి దూరంగా బాణాసంచా దుకాణాలు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-లింగపాలెం: జనావాసాల మధ్య బాణాసంచా దుకాణాలు పెట్టడం వల్ల లింగపాలెంలోని సమీప ప్రాంత ప్రజలు చెందుతున్న ఆందోళనను పరిగణనలోకి తీసుకుని విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై అధికారులు స్పందించారు. ఈ దుకాణాలను జనవాసాల మధ్య కాకుండా ఊరి బయట పెట్టేందుకు తహసిల్దార్ నజీమ్ చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రమైన ఈ గ్రామంలో కొన్నేళ్ల నుంచి జనావాసాల మధ్య దీపావళికి బాణాసంచా పేలుళ్ల దుకాణాలు పెడుతున్నారు. దీంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇవి ఉంటున్నాయి.దీనిపై పరిశీలన చేసి జననివాసాలకు దూరంగా దుకాణాలు పెట్టు కోవాలని అధికారులు దుకాణదారులను ఆదేశించారు. దీంతో ఊరు బయట ఉన్న సీతమ్మ చెరువు వద్ద వీటిని ఏర్పాటు చేసు కుంటున్నారు. ఈ చర్యకు స్థానికులు అధికారులను అభినందిస్తున్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు కైకరం విద్యార్థులు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక య్యారని హెచ్ఎం జి. ప్రసాదరావు తెలిపారు. ఆ మేరకు

ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని హెచ్ఎం ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

అభివృద్ధి సాధ్యం (1వ పేజీ తరువాయి)

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా మహిళలకు ప్రతీ ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర- ఏలూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షులు మరియు ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు కూన పాముల విగ్నేశ్వరరావు అధ్యక్షతన శనివారం స్ఫూర్తి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు, నగరాలలో జనాభాకు తగ్గట్టు పారిశుద్ధ్య కార్మికులు లేరని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారని, ప్రస్తుత పెరిగిన జనాభా లెక్కల ప్రకారం పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పదవి విరమణ పొందిన కార్మికుల స్థానంలో కొత్తవారిని నియమించడానికి ప్రభుత్వం ఎన్నో ఆటంకాలు సృష్టిస్తుందని, పదవీ విరమణ పొందిన వారి స్థానంలో వెంటనే వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ చింతలపూడి నగర పంచాయతీలో అక్కడ కార్మికులకు 15000 జీతం మాత్రమే ఇస్తున్నారని తక్షణం జీవో నెంబర్ 30 ప్రకారం 21 వేల రూపాయల జీతం ఇవ్వాలని, పెండింగ్ ఎరియర్స్ ను కూడా విడుదల చేయాలని లేని పక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా సిద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొర్లపాటి బాబు, సభ్యులు ఏ. అప్పలరాజు, బొక్క శ్రీనివాసరావు, దొడ్డిగర్ల నాగబాబు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

28న మహా విజ్ఞాపన దీక్షను జయప్రదం చేయండి

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాలాంధ్ర -భీమవరం: ఈనెల 28వ తేదీన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే మహా విజ్ఞాపన దీక్షకు అధిక సంఖ్యలో కార్య కర్తలు హాజరు కావాలని భీమవరం బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు ఎం.సీతారాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. భీమవరంలో శనివారం జరిగిన కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులు ప్రభు త్వం స్వాధీనం చేసుకొని సుమారు 10.50 లక్షల మంది డిపాజిట్

దారులకు 30 వేల 80 కోట్లు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం డిపాజిట్ దారులకు తక్షణం డిపాజిట్లు చెల్లించే విధంగా న్యాయం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జరిగే ఈ మహా విజ్ఞాపన దీక్షలో అధిక సంఖ్యలో డిపాజిట్ దారులు ఏజెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బ్రాంచి ప్రధాన కార్యదర్శి కే.గోపాల కృష్ణ, నాయకులు పి.నరసింహాచారి, పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం ఆర్డీవోగా ఎంవి రమణ బాధ్యతలు

విశాలాంధ్ర-ఏలూరు : జిల్లాలోని జంగారెడ్డిగూడెం డివిజన్ ఆర్డిఓగా నియమితులైన ఎంవి రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని ఆర్డివో రమణ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్డీవోకు అభినందనలు తెలియజేశారు. మంగళగిరిలోని సిసిఎల్ఎలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేసిన ఎంవి రమణను ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా జంగారెడ్డిగూడెం ఆర్డివోగా బదిలీ చేసింది.

విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలి

విశాలాంధ్ర-ఏలూరు : ఆంధ్ర రాష్ట్రంలో అతి పెద్ద పరిశ్రమగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయకుండా ఆపాల్సిన బాధ్యత రాష్ట్ర, ఎన్డిఏ ప్రభుత్వానికి ఉందని ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే పేర్కొన్నారు. అక్టోబర్ 31 గురువారం ఏఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవ గోడ పత్రికలను శనివారం స్థానిక ఆర్ఆర్.పేట ఎస్ఆర్ టు వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ ఏఐటియుసి పోరాట ఫలితంగా భారతదేశ కార్మికవర్గం, ఉద్యోగవర్గం 44 కేంద్ర కార్మిక చట్టాలను, అనేక రాయితీలను సాధించుకున్నదన్నారు. ఏఐటియుసి సాధించిన కార్మిక చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అధికారం ఇస్తే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ఉక్కు పరిశ్రమ కార్మికులకు, రాష్ట్ర ప్రజానీకానికి హామీ ఇచ్చారని, కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీని పక్కనపెట్టి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్నా యని విమర్శించారు.

ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.. అప్పలరాజు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 31వ తేదీ గురువారం ఉదయం 8:30 గంటలకు హెడ్ వాటర్ వర్క్స్ పంపుల చెరువు వద్ద ఏఐటియుసి వ్యవస్థాపక దినాన్ని జరుపుతున్నామని కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ, సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపకులు, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమేష్ కుమార్, యూనియన్ కోశాధికారి బి. నారాయణరావు, యూనియన్ నాయకులు నారా శ్రీనివాసరావు, ఎస్ఎంవి. సుబ్బారావు, డి.రవి, సిహెచ్. ఏసుబాబు, ఎస్.వంశీ, సిహెచ్. సతీష్, కనకరాజు, సిహెచ్.అప్పలరాజు, పిఎన్జి.కుమార్, వంగపండు శివ, ఎ.శీను తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలలో సౌకర్యాల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం లోని సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వసతిగృహాలను మరమ్మతులు చేయించి వసతులు కల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్ తెలిపారు. శిధిలావస్థలో వసతి గృహాలు అంటూ విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై ఈయన స్పందిం చారు. ఏలూరు జిల్లాలో 59 వసగృహాలకు 39 వసతిగృహాలను మరమ్మ తులు చేయాల్సి ఉందని ఈయన తెలిపారు. వీటిలో ధర్మాజీ గూడెంలోని బాలుర, బాలికల వసతి గృహాలు ఉన్నా యని వెల్లడించారు.వీటిపై వచ్చిన కథనంపై కలెక్టర్ వెట్రి సెల్వి స్పందించా రని వీటికి వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నారని జె.డి వివరిం చారు. ఏలూరు జిల్లాలోని శిథిలా వస్థలో ఉన్న వసతి గృహాలలో సౌకర్యాల కల్పనకు రూ7.69 కోట్లు అవసర పడతాయని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నట్లు జె.డి తెలిపారు. నిధులు

రాగానే స్లాబ్, బాత్రూముల మరమ్మతులు, మంచినీటి వసతులు కల్పిస్తామని తెలిపారు. కొన్ని వసతిగృహాలలో విద్యా ర్థుల డిమాండ్ అధికంగా ఉందని వాటికి కొత్త భవనాలు నిర్మిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.వీటి నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు వెల్లడించారు.

అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వెల్లడి

విశాలాంధ్ర-ఉండి : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం పరిషత్తు అధ్యక్షుడు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల కార్యకలాపాలు, చేసిన అభివృద్ధి పనులు చేయవలసిన పనులపై రిపోర్టు సమర్పించారు. పలు శాఖల పనితీరుపై ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా చేయాలని ఆదేశించారు. వందమందిలో 95 మందికి మేలు జరిగితే ఐదు ఆరుగురికి నష్టం జరిగినా పనులను ముందుకు సాగించాలన్నారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టమన్నారు. పంట మురుగు కాలువల పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. విద్య వైద్యం సాగునీరుపై తాగునీరుపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నాపల సత్యవతి, W/o. సుబ్బరాజు, డోర్ నెం. 2-35/3, **తోకలపల్లి,** నిడమర్రు మండలం, ఏలూరు జిల్లా. నాయొక్క ఒరిజనల్ పాస్‌పోర్ట్ నెం. **G6026559** సు ది. **22-09-2024**వ తేది ఉదయం 9 గం॥లకు ఒక పాలిథిన్ కవరులో పెట్టుకుని మా ఇంటి వద్ద నుండి పెదనింద్రకొలను సెంటరుకు ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారీపడిపోయినది.

ఎంత వెదికినసూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికినవారు పై తెలిపిన అడ్రసులో అందజేయప్రార్థన.

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ పుట్టా నియామకం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ

పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు శక్తి వంచన లేకుండా తనవంతుగా కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. తనను సభ్యుడిగా నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ చైర్మన్ సిఆర్ పాటిల్, సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇంధనం, సహజవాయువు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తుండగా, తాజాగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ మహేష్‌ను నియమించడం పట్ల ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్రిపుర గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర -భీమవరం: త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పశ్చిమ గోదావరి జిల్లాలో శని, అదివారాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తొలుత శనివారం భారతీయ విద్యా భవన్‌లో ఏర్పాటుచేసిన

కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, భీమవరం ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. తదుపరి గవర్నర్ పోలీసు వందనాన్ని స్వీకరించారు. గవర్నర్ వెంట ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, భారతీయ విద్యా భవన్ చైర్మన్ విశ్వనాథరాజు, అచ్యుతరామరాజు, శ్రీనివాసరాజు, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడు దుర్మరణం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఘోర రోడ్డు ప్రమాదం ఓ బడుగు దివ్యాంగుని బలి తీసుకుంది. ఆ దివ్యాంగుని కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. ఈ హృదయ విదారక దృశ్యం బాదంపూడి బైపాస్ జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. వివరాలకు వెళితే...ఉంగుటూరు మండలం బాదంపూడి బైపాస్ జంక్షన్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ దివ్యాంగుడు అక్కడికక్కడే మృతి చెందారు. తణుకు నుంచి ఉంగుటూరు వస్తున్న బొలేరో ఉంగుటూరు నుంచి బాదంపూడి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దివ్యాంగుడు కోడి విచిత్ర రాజు(35)ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారి రక్తసిక్తం అయింది. బొలేరో అతి వేగం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. చేబ్రోలు పోలీసులు సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం వేరే ఆసుపత్రికి తరలించారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతని భార్య చిన్నారి కూడా దివ్యాంగురాలు. రాజుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

జిల్లాలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర- భీమవరం టౌన్: పశ్చిమగోదావరి జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి ముందుగానే వైద్యం చేస్తే వ్యాధికి దూరమవుతారని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాను నాయక్ అన్నారు, శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల నుంచి క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి దగ్గరలో ఉన్న క్షయనివారణ పరీక్షా కేంద్రాలకు వ్యాధి నిర్ధారణకోసం పంపించి పరీక్షలు ఉచితంగా చేసి వ్యాధి నిర్ధారణ అయితే వారి బరువు ను బట్టి డాక్టర్ గారి ప్రిస్క్రిప్షన్ మేరకు వ్యాధి గ్రస్తులకుఆరు నెలలు లేక తొమ్మిది నెలలు కాలం లో ఉచితంగా మందులు ఇవ్వనున్నట్టు తెలిపారు.

విద్యార్థులు పోలీసు విధివిధానాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: విద్యార్థులు పోలీసు విధి విధానాలపై అవగాహన కలిగి ఉండాలని జీలుగుమిల్లి సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సాయిసూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పలు చట్టాలపై శనివారం అవగాహన

కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి అన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ అంటే ఎవరు, పోలీస్ స్టేషన్ ఎలా ఉంటుంది, వైర్లెస్ సెట్లో ఎలా మాట్లాడాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎం జయబాబు, ఏ ఎస్ ఐ జయకుమార్, సాయిసూర్య పాఠశాల కరస్పాండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేరోజు ఆరు పరీక్షలు

విశాలాంధ్ర- నూజివీడు : విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే లక్ష్యంతో నూజివీడు శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల యాజమాన్యం వినూత్న ప్రయత్నం చేసింది. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు స్వతంత్రంగా ముందుకు రావడంతో వారికి ఒకేరోజు ఆరు సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించారు. శనివారం స్థానిక

నూజివీడు వాగ్దేవి కళాశాలలో నలుగురు విద్యార్థులకు ఒకేరోజు ఆరు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థులు వారు రాసే సబ్జెక్టులను లాటరీ ద్వారా ఏ సబ్జెక్టు వచ్చిన రాసే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆరు సబ్జెక్టులు 18 గంటల పాటు ఏకతాటిగా పరీక్షలు నిర్వహించడం అదేరోజు ఫలితాలు తెలియజేయడం జరిగింది అన్నారు.

విద్య వైజ్ఞానిక ప్రదర్శనతో నైపుణ్యం పెంపు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : పాఠశాల స్థాయి లో జరిగే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేయాలని సమగ్ర శిక్ష సీఎంవో చంద్రశేఖర్ అన్నారు , పెద తాడేపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో శనివారం పీఎం శ్రీ లో భాగంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను ఆయన ప్రదర్శించారు ఈ సందర్భంగా సీఎంఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు టి ఎల్ ఎం, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం పెరగడంతో పాటు మేధాశక్తి పెరుగుతుందన్నారు విద్యార్థులకు కావలసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ను అందించేందుకు పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించింది అన్నారు, విద్యార్థుల అభివృద్ధి మేరకు ఉపాధ్యా

యులు తగిన శిక్షణ అందించాలని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యా ఉద్యోగ అవకాశాలు సాధించాలన్నారు అనంతరం పాఠశాల భవనాలను, కిచెన్ రూమ్, నోట్ బుక్ లను ఆయన పరిశీలించారు హాస్టల్లో అందుతున్న వసతి పై విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జ్యోతి, పాఠశాల ప్రిన్సిపల్ బి. రాజారావు, ఉపాధ్యా యులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలలో గుర్తు తెలియని మృతదేహం

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు డిఎన్ఆర్ మహిళా కళాశాల ప్రాంగణంలో శనివారం గుర్తు తెలియని మృతదేహాన్ని కనుగొన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా.పి.శోభారాణి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, హుటాహుటిన పోలీసులు రంగ ప్రవేశం చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహం దాదాపుగా కుళ్లిపోయి ఉంది. గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉంది. పాలకొల్లు పట్టణ ఎస్సై పృథ్వి, ఎస్సై బాదం శ్రీనివాస్ నేతృత్వంలో డా. పీయూష వర్మ, వీఆర్వో సుబ్బారావుతో కలిసి మృతదేహాన్ని పరిశీలించారు. మగ మృతదేహంగా గుర్తించారు. వయసు సుమారు 70 ఏళ్లు ఉండవచ్చని భావిస్తున్నారు. మృతదేహానికి ఒంటిపై చొక్కా ధరించి ఉంది. ఎవరూ ప్రవేశించడానికి వీలులేని విధంగా పాలకొల్లు డిఎన్ఆర్ మహిళా కళాశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని ప్రిన్సిపల్ చెబుతున్నప్పటికీ.. కళాశాలలో గుర్తు పట్టని మృతదేహం లభించడం, పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు ఈ ఘటన ఎలా జరిగి ఉంటుంది అనే విషయంపై పోలీసులు పూర్తిస్థాయిలో కేసును దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి విషయాలు వెల్లడిస్తామని ఎస్సై జి. పృథ్వి తెలిపారు.

హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్‌పై శ్రీ వాసవిలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ,న్యూఢిల్లీ సమర్పణలో సంకల్ప్ పథకం ద్వారా హై కంప్యూటింగ్ పెర్ఫార్మెన్స్ అనే అంశంపై శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల, తాడేపల్లి గూడెం విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్య ఉపన్యాసకులుగా జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సహాయ ఆచార్యులు మాస్టర్ ట్రైనర్ అయిన డాక్టర్ ఎస్.ఎస్.ఎస్.ఎన్. ఉషా దేవి విచ్చేసి హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ గురించి తెలియ జేస్తూ రాబోయే కాలంలో హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. దాని సాయంతో ఎన్నో పనులను సునాయాసంగా చేయ గలుగుతున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, కార్యక్రమ కో-ఆర్డినేటర్, ఏఐ ఎంఎల్ విభాగాధిపతి

డాక్టర్ లోష్మా తదితరులు ప్రసంగించారు. కార్యక్ర మంలో ఏ ఐ - ఎం ఎల్, సి ఎస్ సి, ఈసిఇ విభాగాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నిమ్మల రామకృష్ణ, S/o. పాండురంగారావు, డోర్ నెం. 2-188, కొత్తపల్లి రోడ్డు, సరిపల్లె, గణపవరం మండలం, ఏలూరు జిల్లా. నాయొక్క ఒరిజనల్ పాస్‌పోర్ట్ నెం. **X0993502** ను ది. 12-08-2024వ తేది ఉదయం 11 గం।।లకు ఒక పాలిథిన్ కవరులో పెట్టుకుని మా ఇంటి వద్ద నుండి గణపవరం సెంటరుకు ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారీపడి పోయినది.

ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికినచో పై తెలిపిన అడ్రసులో అందజేయ ప్రార్థన.

రహదారుల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: పల్లె పండుగలో మంజూరైన పనులను చేపట్టి పూర్తి చేయాలని క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ అనంతలక్ష్మి తెలిపారు. లింగపాలెం మండలం లోని ఆశన్న

గూడెంలో పర్యటించి పల్లె పండుగలు చేస్తున్న రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇంజనీర్ మణికంఠ, ఏపీవో వరలక్ష్మి,సాంకేతిక అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తిరాజు మృతికి సంతాపం

విశాలాంధ్ర-కామవరపుకోట : కామవరపు కోట శివారు కొత్తూరు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు కలిదిండి పుల్లం రాజు కుమారుడు సత్తిరాజు(లైన్మెన్) గుండె సంబంధిత వ్యాధికి హైదరాబాదులో శస్త్ర చికిత్స చేయించు

కుంటూ శుక్రవారం మృతి చెందారు. మృతదేహాన్ని శనివారం ఉదయం స్వగ్రామానికి తరలించారు. చింతలపూడి మాజీ ఏఎంసి చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, నెక్కలపు సూర్యనారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ ఘంటా సత్యంబాబు, సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, ఘంటా మాధవరావు, విద్యుత్ సిబ్బంది సత్తిరాజు పార్థివ దేహాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విద్యార్థుల శిక్షణకు ఒప్పందం

విశాలాంధ్ర- నూజివీడు :నూజివీడు ట్రిబుల్ ఐటీ, హైదరాబాద్ కు చెందిన టి టి ఎస్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ కంపెనీల మధ్య శనివారం ఒప్పందం కుదిరింది. దీనిలో భాగంగా

మెటలర్జీ ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు సమ్మర్ ఇంటర్నల్ షిప్ ప్రాజెక్టులను కల్పించడం కంపెనీ చేయనుంది. ఈ కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ సంద్ర అమరేంద్ర కుమార్, టిటిఎస్ కంపెనీ డైరెక్టర్లు ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

జివి ఎస్వి ఆర్ఎం స్కూల్లో విద్యా ప్రవేశ్ ముగింపు

విశాలాంధ్ర - పాలకొల్లు : విద్యాప్రవేశ్ 90 రోజుల ముగింపు కార్యక్రమం పాలకొల్లు పట్టణ పరిధిలోని జివి ఎస్వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆకస్మిక తనిఖీ చేసే నిమిత్తం జిల్లా

సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యాంసుందర్ పాఠశాల విద్యార్థులను తనదైన శైలిలో ప్రశ్నించి పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి విద్యా ప్రవేశ్ కృత్యాలపై ఆరా తీశారు. పాఠశాల విద్యార్థుల మేధోసంపత్తిని గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవాని ప్రసాద్ గురించి శ్యాం సుందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి భవాని ప్రసాద్ ఆదర్శప్రాయమంటూ కొనియాడారు. పాఠశాలకు విద్యార్థులకు ఆయన చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను పరిశీలించారు. విద్యార్థులకు బోధన చేసే విషయంలో ఉపాధ్యాయులు చూపిస్తున్న శ్రద్ధ ఆశక్తులను అభినందించారు. పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం ఈస్కూల్ కు ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ.ఎం.ఓ చంద్రశేఖర్, జిల్లా ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శ్రీరామ కృష్ణ మహంత్‌కు నగదు బహుమతి

విశాలాంధ్ర-దేవరపల్లి: మండలంలోని పల్లంట్ల గ్రామానికి చెందిన బలుసు మెహర్ శ్రీరామ కృష్ణ మహంత్‌కు కేరళ రాష్ట్రంలోని కాలికట్‌లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బిఆర్కే ఆర్కిటెక్ విభాగంలో ఫస్ట్ క్లాస్ సాధించారు ఈ సందర్భంగా మెరిట్ అవార్డు క్రింద లక్ష రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మహంత్ మాట్లాడుతూ ఈ నగదును మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు అందజేసి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగించమంటానని తెలిపారు. బలుసు మెహర్ శ్రీరామకృష్ణ మెహంత్ తల్లిదండ్రులు మానవతా సంస్థ రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులురామకృష్ణ మహంతిను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, టీడీపీ సీనియర్ నాయకుడు కొయ్యలమూడి చినబాబు మానవతా సంస్థ సభ్యులు అభినందించారు.

ఆత్మ రక్షణకు కరాటే దోహదం

విశాలాంధ్ర- దేవరపల్లి: దేవరపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో కరాటే గురించి విద్యార్థిని విద్యార్థులకు ఆయన వివరించారు. వ్యాయామం ఆత్మరక్షణ కోసం కారాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి కబడీత్తి పోటీలకు భాష్యం స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర- దేవరపల్లి: ఇటీవల ఏలూరులో జరిగిన ఎస్.జి.ఎఫ్ జిల్లా స్థాయి కబడ్డి పోటీలలో ప్రతిభ కనబరచి అండర్-14 రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు ఎంపికైన దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థి బొంతు రినోబీను భాష్యం స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ ఆంజనేయులు, ప్రిన్సిపల్ పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబాన , వ్యాయామ ఉపాధ్యాయరాలు మంజు, ఉపాధ్యాయులు అభినందించారు.

వైసీపీ కవ్వింపు చర్యలకు లొంగం

విశాలాంధ్ర - అనపర్తి : తప్పు ఒప్పుల చిట్టా పేరుతో వైసిపి నేతలు టిడిపి శ్రేణులను కవ్విస్తే మేము ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని, కేవలం మా నాయ కుడు చెప్పడం వలనే సహనంగా ఉన్నామని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కళ్యాణ మండపంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో గ్రామ కమిటీలు తమవంతు సహకారం అందిస్తూ 50వేల సభ్యత్వాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత, పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడుశ్రీను), కర్రి వెంకటరామారెడ్డి పాల్గొన్నారు.

రీ సర్వే సదస్సులో 81 అర్జీలు

విశాలాంధ్ర - కరప : కరప మండలం చిన్నమామిడాడ గ్రామంలో రీ సర్వే సదస్సులు నిర్వహించినట్టు తహశీల్దార్ ఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సదస్సులో భూ సంబంధిత సమస్యలపై 81 దరఖాస్తు పెట్టుకున్నారని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సర్వేయర్, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం,అనపర్తి : అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన విధంగానే ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి శాసనమండలి ఎన్నికల్లో కూడా అఖండ విజయం సాధించేందుకు కృషి చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాజమహేంద్ర వరం శుభమస్తు కల్యాణ మండపంలో శనివారం జిల్లా ఎన్డీఏ పక్షాన జరిగిన ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో తూర్పు, పశ్చిమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఎన్డిఏ ఇన్చార్జ్ లు, ముఖ్య నాయకులతో జరిగిన సన్నాహక సమావేశంలో పలువురు ప్రసంగించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర - నిడదవోలు : స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోంటామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ వి వి ఎస్ మూర్తి తెలియచేశారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం లోని ఎంపిడివో కార్యాలయంలో ఏపీఎం మహాలక్ష్మి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన సీసీలకు. విఓఏలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఆర్డిఏపిడి మూర్తి, తూర్పుగోదావరి జిల్లా లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కే . శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా పీఎంఈజీపి, పిఎంఎఫ్ఎం వంటి కేంద్ర ప్రభుత్వ స్కీముల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేస్తున్నాయన్నారు. లబ్దిదారుల ఆసక్తి చూపిన యూనిట్లను ఏర్పాటు చేసి, వాటికి మార్కెటింగ్ ప్రోత్సహం అందించే క్రమంలో ఈవోపీలు సీసీలు, విఓఏలు గ్రామ స్థాయిలో మహిళలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్ మహాలక్ష్మి, బ్యాంక్‌మేనేజర్లు,ఫీల్డ్ఆఫీసర్లు,డిఆర్డిఏ స్టాఫ్ డిపిఎం హేమంత్, సీసీలు విఓఏలు పాల్గొన్నారు.

దళితుల సొసైటీలో అక్రమ ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర - సీతానగరం : దళితుల సొసైటీలో అక్రమ ఇసుక తవ్వకాలు అమానుషం అని సొసైటీ సెక్రటరీ మట్టాడి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ విలేకరులతో మాట్లాడుతూ ముగ్గళ్ళ గ్రామంలో ఇసుక విధానానికి తూట్లు పొడుస్తూ కొందరు అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అన్నారు. కొందరు ట్రాక్టర్ల యజమానులు ఇసుకను తరలిస్తూ ఇసుక మాఫియా చెలరేగుతూ దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. దళిత రైతుల సొసైటీల నుండి ఎందుకు ఇసుకను తరలిస్తున్నారని ప్రశ్నించడంతో నాపై దాడికి దిగడం జరిగిందని దాంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్య సేవలు పొందుతున్నానని రమణ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ర్యాంపు వద్ద ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టి ప్రమాదకర గోతులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న మట్టాడి వెంకటరమణను పలువురు పరామర్శించారు.

మద్యం దుకాణం వద్ద జనసేన నాయకుల హల్‌చల్

విశాలాంధ్ర - సీతానగరం: రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానం ద్వారా టెండర్లు పిలిచి లక్కీ డ్రా ద్వారా రాష్ట్రం మొత్తం దుకాణాలను మంజూరు చేసింది. అయితే ఈ మద్యం విధానంలో సీతానగరం మండలానికి రెండు దుకాణాలు మంజూరు అయ్యా యి. వాటిని లక్కీ డ్రా ద్వారా కొంత మంది కైవసం చేసుకొని రెండు దుకాణాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. అయితే ఇంత వరకూ బాగానే ఉంది గురువారం రాత్రి కొంత మంది జనసేన నాయకులు మద్యం దుకాణాల వద్దకు చేరుకొని తమకు వాటా ఇవ్వాలి అని దుకాణాల యజమానులతో వాదోపవాదాలకు దిగ్గారు. అలాగే దుకాణాలకు తాళాలు వేస్తాము అంటూ హల్ చల్ చేశారు. దీనితో కొద్ది సేపు గందరగోళ పరిస్థితులు ఏర్పడి దుకాణాల వద్ద మందు బాబులకు అయోమయ పరిస్థితి ఏర్పడింది. దీనితో దుకాణాల యజమానులు ఎదురు తిరిగి మేము రాష్ట్ర ప్రభుత్వం విధించిన నియమ నిబంధనల ప్రకారం వ్యాపారం చేస్తున్నామని మీరు ఎలా వచ్చి వ్యాపార సమయంలో గొడవ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. అలాగే ఈ విషయం పై ఎమ్మెల్యే చర్చిదాము అని చెప్పి యదావిధిగా తమ దుకాణాలను తెరచి అమ్మకాలు జరిపారు. అయితే ఈ విషయం ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్సీపీ నాయకులు తెలియడంతో మద్యం దుకాణ%శి% వద్ద జనసేన నాయకులు చేసిన గలాటా వీడియో అన్ని సోషల్ మీడియా లలో షేర్ చేస్తూ వారు చేసిన పనిని తప్పు బడుతున్నారు.

రూ 43లక్షలతో రోడ్లు మరమ్మతులు

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు నియోజకవర్గం కొవ్వూరు డివిజన్లో రూ. 43 లక్షలకు సంబంధించిన ఆర్ అండ్ బి పనులకు సాధారణ పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు..

తీపర్రులో 'టీడీపీ సభ్యత్వ నమోదు'

విశాలాంధ్ర - పెరవలి : తీపర్రు గ్రామ టీడీపీ ఆఫీసులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అతికాల రామకృష్ణ, తీపర్రు గ్రామ అధ్యక్షులు కంటిపూడి సూర్యనారాయణ, ఉసులుమర్రు టీడీపీ నాయకులు ఉప్పలపాటి సత్యరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ బాపూజీకి సంతాపం

విశాలాంధ్ర - నిడదవోలు : కొవ్వూరు సీనియర్ జర్నలిస్ట్ గంధం పూజ్య నరసింహ బాపూజీ మృతిచెందడం అత్యంత బాధాకరమని ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు యూనియన్ సభ్యులు అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ క్లబ్ సర్వసభ్య సమావేశం యూనియన్ అధ్యక్షులు పట్టపగలు ప్రసాద్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముందుగా ఇటీవలే మరణించిన నరసింహ బాపూజీ కి ఘన నివాళులర్పించి పాత్రికేయునిగా అయన చేసిన సేవలను కొనియాడారు. అయన మృతిపట్ల నిడదవోలు జర్నలిస్ట్ యూనియన్ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. ప్రసాద్,కే ఎన్ దుర్గారావు, త్రినాధ్, కాట్రు వసంతరాజు, జీవి రమణ, ముప్పిడి తేజ, పాలేటి రాజశేఖర్, సిరాజ్, షరీఫ్ ఉన్నారు.

శారీరక వ్యాయామం.. మనసుకు స్థిరత్వం

అరబిందో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజానగరం : శారీరక వ్యాయామంతో మనసుకు స్థిరత్వాన్ని అందిస్తుందని, ఆచరణలో ఉన్న మనస్సు నెగటివ్ ఆలోచనలకు లోను కాకుండా చూస్తుందని అరబిందో సొసైటీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ శ్రీనివాస్ ములుగు అన్నారు. మండలంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన "అంతర్గత సామరస్యం సాధన" అనే సదస్సుకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భావోద్వేగ నియంత్రణ ఒక సమతుల్య జీవితానికి పునాది అని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ధ్యానం సాధన వ్యక్తిగత జీవితంలో గొప్ప మార్పు తీసుకువస్తుందని చెప్పారు. ప్రతి రోజు కనీసం ఐదు నిమిషాలు దీర్ఘ శ్వాస, ధ్యానానికి వెచ్చించడం ద్వారా మనస్సును శాంతింపజేయవచ్చని, ఆలోచనలు తగ్గుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గైట్ అటా నమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జయానందకుమార్, డైరెక్టర్లు డాక్టర్ టి.వి. ప్రసాద్, డాక్టర్ ఆర్.ఎస్. రాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కేదార్నాథ్ మహాపాత్ర, మైనింగ్ విభాగం అధిపతి వినోద్, విద్యార్థులు, అరబిందో సొసైటీ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

వివాహవేడుకలో 'సత్తి'

విశాలాంధ్ర - బిక్కవోలు : మండలంలోని ఆరికరేవుల పంచాయతీ పాలకవర్గ సభ్యులు కొర్ల రామచంద్రరావు రామలక్ష్మి దంపతుల కుమార్తె విజయ వివాహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హాజరై వధువును ఆశీర్వదించారు. ఆయనతో పాటు పార్టీ నేతలు కొర్ల చక్రధరరావు, పార్టీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి,గురు నాగేశ్వరరావు,కొండాపు గాంధీ రెడ్డి,కొర్ల గణపతి తదితరులు ఉన్నారు.

మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

-మట్టిని తరలిస్తున్న లారీలను అడ్డుకున్న వైసీపీ నేతలు
- భూపాలపట్నంలో మూడు గంటలు నిరసన

విశాలాంధ్ర - రాజానగరం : పగలు,రాత్రి అనే తేడా లేకుండా మట్టి,ఇసుకను అక్రమంగా దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే తమ పార్టీ తరుపున పోరాటాలకు సన్నద్ధమని వైసీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి డిమాండ్ చేశారు .మండలంలోని భూపాలపట్నం గ్రామం మీదుగా అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీలను వైసిపి నేతలతో కలిసి శుక్రవారం అర్ధరాత్రి అడ్డుకున్నారు.సుమారు మూడు గంటలకు పైగా స్థానికులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఇందుకు సంబంధించి స్థానిక విలేకరులకు శనివారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా వైసిపి సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంతో పాటుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మట్టి,ఇసుకలను దోచుకోవడం ఆనవాయితీగా మారిందని దుయ్యబట్టారు. గ్రావెల్‌కు సంబంధించిన 8 టిప్పర్ లారీలను భూపాలపట్నం గ్రామంలో స్థానికులతో కలిసి అడ్డుకున్నట్లు చెప్పారు.ఎక్కడ మట్టి కనిపిస్తే అక్కడ తవ్వుకోవడం అమ్ముకోవడం అన్న ధోరణిలో కూటమి నాయకులు ఉన్నారని విమర్శించారు. టిప్పర్ లారీలు ప్రమాద భరితంగా వెళుతుండటంతో ప్రజల ప్రాణాలకు భద్రతా లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కన్న ఇసుక, మద్యం ఆదాయం పైనే కూటమి ప్రభుత్వం నేతలు దృష్టి పెట్టారని విమర్శలు గుప్పించారు. మద్యం షాపులోని వాటాల కోసం జన సైనికులు బహిర్గతంగానే బెదిరింపులు దిగడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నియోజకవర్గంలో బాధ్యతయుతంగా వ్యవహరించ వల్సిన అధికారులు కూటమి ప్రభుత్వా నికి తొత్తులుగా పనిచేస్తున్నారన్నారు.మండలంలో అధికార పార్టీకి చెందిన వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలిస్తుంటే అపాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనీ, తామే మట్టి టిప్పర్ లారీలను అడ్డుకొని రాజా నగరం తహశీల్దార్‌కి పలుమార్లు ఫోన్ చేసినా ఎటువంటి స్పందన లేదని,ఇటీవలే కలవచర్ల అక్రమ గ్రావెల్ సంఘటనలో కూడా స్పందించ లేదని వాపోయారు.తహశీల్దార్ తీరును చూస్తుంటే ఈ వ్యవహారంలో ఆమెకు కూడా ఏదైనా భాగస్వామ్యం ఉందా అనే అనుమానాలకు తావు నిస్తున్నాయని ఆరోపించారు.అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి సంబంధిత లారీలను పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుర్గారావు ,సోమరాజు, గోవిందు, వెంకటేశ్వరరావు, సూరిబాబు, అనిల్, శివ, పాల్గొన్నారు

ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - ఆలమూరు : ఈనెల 28వ తేదీన సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వేదికగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజాదర్బార్‌ను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కే జాన్ లింకన్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజల నుంచి నేరుగా ఎమ్మెల్యే సమస్యలపై వినతులను స్వీకరిస్తారన్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలను ప్రజా దర్బార్‌లో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి మండల పరిధిలోని అన్ని విభాగాలకు సంబంధించిన సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. కావున మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బదిలీ అధికారులకు సత్కారం

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల ప్రభుత్వం ఆదేశాలతో అధికారులకు సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర మండలాలకు వెళ్లిన వారిని ఎంపీడీవో జాన్ లింకన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఇందులో ఈవోపీఆర్డి రాజకుమార్, కార్యదర్శులు సంజీవరెడ్డి, శ్యాంసుందర్, సత్యనారాయణ, రాజు, రేణుక, సుప్రియ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు, సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతా మహాలక్ష్మి, ఇంచార్జ్ డిఎల్పిఓ ఐ రాజు, తహసిల్దార్ కెజె ప్రకాష్ బాబు, మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు ఉత్సాహంగా పనిచేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : సభ్యత్వ నమోదులో కొవ్వూరు నియోజకవర్గం ప్రథమంగా నిలిచేలా తెలుగుతమ్ముళ్లు కృషి చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పట్టణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తికి బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంఠమణి రామకృష్ణ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ చిన్ని, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, కొవ్వూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ జయరాజు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

1 నుంచి నిత్యవసరాల పంపిణీ

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు వచ్చేనెల 1 నుంచి బియ్యంతో పాటు పంచదార కందిపప్పును సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే రైతు బజార్లలో తక్కువ ధరకే కందిపప్పు వంట నూనెలను అందిస్తోంది, అంతేకాకుండా నవంబర్ నుంచి కందిపప్పును కూడా తక్కువ ధరకే పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే బహిరంగ మార్కెట్లో కందిపప్పు కేజీ 180 ఉండగా రైతు బజార్లలో కౌంటర్ల ద్వారా 110 కి అందిస్తున్నారు. నవంబర్ నెల నుంచి కందిపప్పు పంపిణీ చేయడానికి పౌరసరఫరాల శాఖ గోదాములకు కందిపప్పు చేరుకుంది. రెండు నెలల టెండర్లు పిలిచి గుత్తేదారులను ఖరారుచేసింది కందిపప్పును కిలో 67 రూపాయలకు రేషన్ వినియోగ దారులకు ప్రభుత్వం అందించనుంది. అదేవిధంగా పంచదారను ఏఏవై కార్డుదారులకు కేజీ 14 ,మిగిలిన వారికి 1/2 కేజీ 17 చొప్పున విక్రయించనున్నారు. తూర్పుగోదావరి జిల్లా కు ఇప్పటివరకు దాదాపు 300 టన్నుల కందిపప్పు గోదాములకు చేరిందని మిగిలిన ఈ మూడు రోజుల్లో మరింత స్టాకు రానుందని జిల్లా అధికారులు తెలిపారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - జగ్గంపేట : పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని వారి విధులపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జగ్గంపేట వైఆర్‌కె శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎస్ఐ రఘునాథరావు పోలీస్ విధులు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను వివరించారు. వైర్లెస్ సెట్ ఏ విధంగా పనిచేస్తుందో తెలియజేసి, వారితో మాట్లాడించారు. లాకప్, పిస్టల్ పనితీరు, ప్రాముఖ్యత గురించి వివరించారు.

పార్టీ సభ్యత్వం కార్యకర్తల కుటుంబానికి భరోసా

విశాలాంధ్ర - కొత్తపేట : పార్టీ సభ్యత్వం కార్యకర్తల కుటుంబానికి భరోసా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వాడపాలెం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి అండగా ఉంటున్న కార్యకర్తల కోసం వారి కుటుంబ సభ్యుల భరోసా కోసం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న వారికి అయిదు లక్షల ప్రమాద బీమా, సాధారణ మరణానికి పది వేల రూపాయలు మట్టి ఖర్చుల కోసం ఇస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు బులితాత, ధరణాల రామకృష్ణ, బూసి భాస్కరరావు, బండారు వీరబాబు, చీకట్లఅబ్బు, బూత్‌కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు గణనకు సహకరించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తపేట : 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమానికి సహకరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. శనివారం వాడపాలెం కార్యాలయం వద్ద గోడపత్రికను పశు సంవర్ధక శాఖ అధికారులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరిగే ఈ పశుగణన కార్యక్రమం భవిష్యత్తులో పశు పోషణ రంగంలో పలు పథకాల రూపకల్పనకు, మందులు, టీకాలు, నట్టల నివారణ మందుల లభ్యతకు దోహదం చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.50 కోట్ల కుటుంబాలకు చెందిన పశువుల వివరాలు సేకరించి ఆన్‌లైన్, వెబ్ అప్లికేషన్‌లో నమోదు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు బుల్లితాత, యల్లమెల్లి జగన్మోహన్, రెడ్డి తాతాజీ, వాసంశెట్టి సత్యనారాయణ, రొట్ట రమణ, పశుసంవర్ధక ఉద్యోగులు, పశువైద్యులు పాల్గొన్నారు.

కైలాష్‌నాథ్‌తో మల్లాడి కృష్ణారావు భేటీ

విశాలాంధ్ర - యానాం : యానాంకు సంబంధించి పలు అంశాలపై శనివారం పుదుచ్చేరి ఎల్‌జి కైలాస్‌నాథ్‌తో మల్లాడి భేటీ అయ్యారు. మెడిసిన్ సీట్లలో యానాం రిజర్వేషన్‌కు సంబంధించి 2001 జనాభా కాకుండా 2024 జనాభా ప్రతిపదికనా పరిగణలోకి తీసుకోవాలని కోరినా మల్లాడి ముఖ్యంగా ఓబీసీలోని పలు కులాల వారికి మెడిసిన్ సీట్లలో న్యాయం జరగటం లేదని నివేదికల ఆధారంగా వివరించిన మల్లాడి, దీనిపై ఆరోగ్య శాఖ కార్యదర్శి, చీఫ్ సెక్రటరీలను నివేదిక కోరిన గవర్నర్, యానాంకు సంబంధించిన పెండింగ్ అంశాలపై వినతిపత్రం అందజేశారు. గతంలో చర్చించిన పెండింగ్ అంశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోట్ పంపిన గవర్నర్. నవంబర్ చివరి వారంలో యానాం పర్యటనకు గవర్నర్ రానున్నారని, దీనికి సంబంధించి మరో నాలుగు రోజుల్లో అధికారికంగా గవర్నర్ కార్యాలయం నుండి అనుమతి రానుందని మల్లాడి తెలిపారు.

వైసీపీ ఆరోపణలపై గోపి ఖండన



విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం నియోజకవర్గంలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ. 13.43 కోట్లు మంజూరైనాయని ఇటీవల ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రకటించారనీ. గ్రామాల్లో ప్రజలందరికీ ఇబ్బందులు లేకుండా సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ముమ్మిడివరంలో వైసిపి నాయకులు ఏ విధమైన ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించడం తగదని నగర టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో అభివృద్ధి పనుల నిమిత్తం ఉప యోగించారని ముమ్మిడివరం నగర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి చెప్పారు. ఎమ్మెల్యే బుచ్చిబాబు అందరివాడని అన్ని వర్గాల వారిని సమానంగా చూసే మంచి మనసున్న ఎమ్మెల్యే అని గోపి చెప్పారు. ఇటువంటి అసత్య ఆరోపణలు చేయడం వైసిపి నాయకులు తగదని ఆయన అన్నారు.

క్యాట్ టెస్ట్‌లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తాళ్లరేవు : మండలంలోని సుంకరపాలెం, యానాం శ్రీ చైతన్య స్కూల్‌లో జరిగిన ప్రతిష్టాత్మకమైన క్యాట్ ఎగ్జామ్ అనబడే నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో చైతన్య స్కూల్ విద్యార్థుల అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డివివి విజయలక్ష్మి గిరిధర్ తెలియజేశారు. 138 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 63 మంది విద్యార్థులు లెవెల్ 1లో ఉత్తీర్ణత సాధించి లెవెల్ 2కి వినూత్న రీతిలో అర్హత సాధించారు. గణిత శాస్త్రంలో 21 మంది, భౌతిక శాస్త్రంలో 24 మంది, రసాయన శాస్త్రంలో 18 మంది, విద్యార్థులు అర్హత సాధించారని ప్రిన్సిపల్ డివివి విజయలక్ష్మి గిరిధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందమన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని కొనియాడారు. ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజియం యంవి సురేష్, కాకినాడ రీజనల్ ఇంచార్జ్ పి గోపీనాథ్ అభినందించారు. సుంకరపాలెం పాఠశాల డీన్ టీ వెంకటరత్నం, యానాం పాఠశాల డీన్ యం శేషగిరిరావు, కో ఆర్డినేటర్ టీ శ్రీనివాస్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎన్ అశోక్ కుమార్, ఏటి కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మండల అభివృద్ధికి సహకరించాలి : ఎంపీపీ

విశాలాంధ్ర - ఆలమూరు : మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీపీ తోరాటి లక్ష్మణ రావు అన్నారు. ఆయన అధ్యక్షతన మండల కేంద్ర మైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. ఎంపీడీవో కే జాన్ లింకన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ సర్వ సభ్య సమావేశంలో ఆయా శాఖల అధికా రులు తమ తమ శాఖల ద్వారా మం డల అభి వృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయ తీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీ శారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికా రులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఆలమూరు ప్రభుత్వ ఆసు పత్రిలోని (సిహెచ్సి) రోగులను ప్రతి చిన్న వ్యాధికి రిఫరల్ రాయడం సరైన విధానం కాదని, గర్భిణీ ప్రసవాల నమోదు సంఖ్యలను పెంపొందించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో నీటి నిలవలు ఉన్నప్పటికీ పంట పొలాలకు సరైన మోతా దులో మంచినీటిని అందించలేకపోతున్నారని, అన్నారు. మండలంలోని ప్రతి గ్రామీణ ప్రాం తాల్లో అధికంగా కుక్కలు సైరవిహా రం చేస్తున్నాయని, దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సర్పం చులు గుణ్ణం రాంబాబు, సంగీత సుభాష్ తెలిపారు. అలాగే బదిలీపై వచ్చిన వివిధ శాఖల అధికారులను ప్రజా ప్రతినిధులకు పరిచ యం చేశారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవ త్సరానికి సం బంధించిన బడ్జెట్ బిల్లులను సమావే శంలో ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి సీతామహాలక్ష్మి, తహశీ ల్దార్ కెజె ప్రకాష్ బాబు, ఈవోపీఆర్డి ఎం రాజు, ఏవో మెహర్ ప్రకాష్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమర వీరుల వారోత్సవాలు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : పోలీసు అమర వీరుల వారోత్స వాలను పురస్కరిం చుకుని శనివారం ఎస్ఆర్వి స్కూల్ విద్యార్థులతో ఒపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సతీష్ ఓపెన్‌హస్ నిర్వహించి, పోలీస్ స్టేషన్ పనితీరు, సైబర్ నేరాల గురించి, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ వయోవృద్ధుల మాసోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : ప్రపంచ వయోవృద్ధులు మాసోత్సవం సంద ర్భంగా శనివారం మధ్యాహ్నం 3గంటలకు జగన్నాధపురం ఏఎస్‌డీ మహిళా డిగ్రీ కళాశాలలో పిల్లలు, తల్లితండ్రులు, గౌరవం గురించి అవగాహన సదస్సుజరిగింది. ఈ సదస్సులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులు దీ సూర్య నారాయణ మూర్తీ, రామ సుబ్బా రావు, ఎస్వీప్రసాద్ , జక్కా సత్యనారాయణ, ఆఫీసు, సూపరెంటిండేంట్ రాజు , కాలేజీ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

16వ విడత ప్రజా వేదిక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయపు ఆవరణలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము క్రింద 2023-24 సం.మునకు ఎస్ఆర్పివి కనకారావు వారి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఇప్పటివరకు 17 గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఆత్రేయపురంలోని ప్రజా వేదికలో 716 పనులకు రూ.9 కోట్ల రూ.17.85లక్షల ఖర్చుపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సమావేశమునకు ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్, ఏపిడి మల్లికార్జున రావు, ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట్ రామన్, హెచ్ఆర్ మేనేజర్, సత్యనారాయణ, అంబుట్స్ మెన్, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం వారు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూధన ఆత్రేయపురం మండలములో వాడపల్లి గ్రామంలో జరుగుచున్న బిటి రోడ్లు పనులను, కట్టుంగ గ్రామములో జరుగుచున్న సిసి రోడ్లు పనులను పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని తూర్పు గానుగూడెం గ్రామ శివారులోని జాతీయ రహదారి పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాట్టె వెంకట రమణ వయసు (26) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం పాల య్యారు. సమాచారం అందుకున్న రాజా నగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్, ఎస్ఐ మనోహర్ సిబ్బంది కలిసి కారులో చికుక్కున్న వెంకట రమణ బయటకు తీసేందుకు శ్రమించారు. ఈ ప్రమాదానికి సంబంధించి రాజానగరం ఎస్ఐ పి.మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం తుని సమీపంలోని తొండంగి, వలసపాకలు గ్రామానికి చెందిన మట్టే వెంకట రమణ అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి వివాహం నిమిత్తం తుని వైపు నుండి రాజమహేంద్రవరం వైపు ఏపీ31 డిజే1314 నంబరు కారులో ప్రయా ణిస్తుండగా మార్గమధ్యంలో తూర్పు గానుగూడెం శివారులోని ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చేసరికి రాజమహేంద్ర వరం నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న ఐసర్ వ్యాన్ యూ టర్న్ తీసుకోవడంతో కారు వెళ్లి ఐసర్ వ్యాన్ బలంగా ఢీకొట్టినట్టు చెప్పారు. దీంతో కారు నుజ్జునుజ్జు కావడంతో వెంకట రమణ అక్కడికక్కడే మృతిచెందినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో కారులో ఒక్కడే ఉన్నాడని, మృతుడు వెంకట రమణకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. పంచనామా అనంతరం కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు మంచి భరోసా లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు బొదిరెడ్డి గోపాల కృష్ణ, మూది నారాయణస్వామి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో వారు శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని అన్నారు. కార్యకర్తలు 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందడంతో ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమాను పొందడంతోపాటు, సహజ మరణం చెందితే తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్లు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు గంధం బాపూజీ

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రజా సమస్య లపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి గంధం పూజ్య నరసింహ బాపూజీ అని పలువురు వక్తలు పేర్కొ న్నారు. సీనియర్ జర్నలిస్ట్‌గా, కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులుగా ఎన్నో సేవలు అందించారని, ప్రజా సమ స్యలపై ప్రజా ప్రతినిధు లను , అధికా రులను నిర్మొహమాటముగా నిలదీసే వారని అటువంటి వ్యక్తి మరణం బాధాకరమని అన్నారు. గంధం పూజ్య నరసింహ బాపూజీ ఆకస్మికంగా మర ణించారనే వార్త పలువురిని దిగ్భ్రాం తికి గురిచేసిందని పేర్కొన్నారు. అక్టో బర్ 26వ తేదీ శనివారం కొవ్వూరు ప్రెస్ క్లబ్ వద్దకు తీసుకు వచ్చిన పార్థివ దేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు, పురపాలక సంఘ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి, నాయకులు కంఠమని రమేష్, చిట్టూరి అన్నవరం, రుత్తల భాస్కరరావు, నాగళ్ళపాటి శ్రీనివాస, బోడపాటి హనుమంతరావు, పేరిచర్ల బోస్ రాజు , భావన రాజేష్, గంధ్రోతు శివ , కోదండం, హోలీ ఏంజెల్స్ స్కూల్ కరెస్పాండెంట్ నెల్సన్ ఆంథోని, పురపాలక సంఘ కమిషనర్ టీ . నాగేంద్ర కుమార్ , భారతీయ జనతాపార్టీ నాయకులు పిల్లలమర్రి మురళి కృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్ల స్వామి నాయుడు, ప్రెస్‌క్లబ్ సభ్యులు జివివి సత్యనారా యణ, యువరాజ్ దాసు,నాదెళ్ల రామం , పొన్నాడ సుబ్రహ్మణ్యం, బోనగిరి అయ్యప్ప , పుప్పాల సురేష్ , గరగా వర ప్రసాద్, త్రినాథ్ , జి. ఎర్రన్న , గూడా సూర్య సందీప్ సిపిఐ నాయకులు ఏం . సుందర బాబు, న్యాయవాదులు గంధం సాయి, గంధం నరసింహారావు, దొండపాటి కృష్ణారావు పూలమా లలు వేసి నివాళులు అర్పించారు .

సారిపల్లి కుటుంబసభ్యులకు ముద్రగడ పద్మనాభం పరామర్శ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలో రాచపల్లి గ్రామంలో ఇటీ వల అకాలంగా మృతి చెందిన సారిపల్లి సూరి బాబు వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గణేశుల రాంబాబు, గౌతు స్వామి, గ్రామ సర్పంచ్ సారిపల్లి లోవలక్ష్మి గంగరాజు, రామకుర్తి రాజా, తదితరులు పరామర్శించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- రానున్న మార్చి నాటికి పూర్తవ్వాలి
- కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న మార్చి నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు, అంగన్వాడీ కేంద్రాలు, ఆర్వో ప్లాంట్లు పని తీరు అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో హౌసింగ్ అధికారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇంటి పనులు ప్రారంభించిన ప్రతిచోట తప్పనిసరిగా మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సీసీ రోడ్లు పనుల్లో పురోగతి కనబరచాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని వెల్ఫేర్ అసిస్టెంట్లు సక్రమంగా నాణ్యతను తనిఖీ చేసి వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఈనెల 25నుంచి ప్రారంభమైన పశుగణన ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ వెంకట లక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీవీ ఎస్ లక్ష్మణరావు, డీపీవో వి రవికుమారు, సీపీవో పీ త్రినాథ్, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్య ప్రకాశరావు, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నతమైన చదువులతో పాటు వ్యవసాయ రంగంపై దృష్టి కేంద్రీకృతం చేయాలని సాఫ్ట్వేర్ రంగంలో పనిచేస్తూ, ఉద్యోగ విరమణ చేసిన కోనసీమ వాసి కాండ్రేకుల జగదీష్ అన్నారు. కళాశాలలో ప్రిన్సిపల్ కే మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జగదీష్ చేతుల మీదుగా వ్యవసాయ అనుబంధ రంగాలలో శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతున్న ఓడబ్ల్యుడిసి ద్రావణాన్ని ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ఏ ఉద్యోగం దొరకకపోయినా రైతుగా మారాలని ఆకాంక్షించారు. నేషనల్ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్ మాట్లాడుతూ చదువుతోపాటు, వివిధ రకాల పంట ఉత్పత్తులతో లాభాలు గడించి వచ్చునని అన్నారు. వ్యవసాయ రంగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జెకె టీంను ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, విద్యార్థిని అధ్యాపక బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో చోడే జాన్ పాల్, యాలంగి వరప్రసాద్, ఏ రత్నవాణి, దివ్య, సంసోన్, కే శ్రావణ్ దిలీప్, స్నేహిత, సూర్య కుమారి, శ్రీనివాస్, శ్రీలక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో తిప్పే నాయక్ బదిలీ

కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది వీడ్కోలు సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారిగా డా డి తిప్పే నాయక్ 9 నెలలపాటు ఉత్తమ సేవలు అందించారని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రెవెన్యూ అధికారిని బదిలీ చేయడంతో శనివారం కలెక్టరేట్‌లో డీఆర్వో తిప్పేనాయక్‌కు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావనా ఇతర అధికారులు, డీఆర్వో తిప్పే నాయక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం నమోదు ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో దాట్ల పృధ్వి రాజు, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, పొన్నమండ రామలక్ష్మి, జక్కల ప్రసాద్, వేగేశ్న భాస్కర్ రాజు, అప్పన్న, మరియు పలువురు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని అంశాలను నేర్చుకోవాలి

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

విశాలాంధ్ర - భీమవరం : చదువు అంటే అక్షరాలు నేర్చుకోవడమే కాదని, అన్ని అంశాలను నేర్చుకోవాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన త్రిపుర గవర్నర్ శనివారం భారతీయ విద్యాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత విద్యార్థులు బ్యాండ్‌తో స్వాగతం పలకగా, ఎన్.సి.సి క్యాడెట్లు మార్చ్‌ఫాస్ట్‌తో గవర్నర్‌ను వేదిక వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం గవర్నర్ బాల సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ భారతీయ విద్యాభవన్ కుల మతాలకు అతీతంగా విద్యార్థులకు మంచి విద్యను అందించి భారతదేశ భావిపౌరులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో 40 సంవత్సరాలుగా విశేష కృషి చేస్తుందన్నారు. విద్యాసంస్థలను ఫలితాలలో ఒకటి, రెండు స్థానాల్లో నిలుపుతూ రాష్ట్రంలో, అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గడించిందన్నారు. భీమవరంలో విద్యాసంస్థను నడిపిస్తున్న విశ్వనాథరాజు, వారి అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా గవర్నర్ అభినందించారు. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలను భారతీయ సంతతి నాయకత్వం వహిస్తున్నారని, వారిలో తెలుగు వారు ప్రముఖంగా ఉండడం గర్వించదగిన విషయం అన్నారు. చదువు అంటే అక్షరాలు నేర్చుకోవడమే కాదని, సాంఘిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోని, తోటి వారికి సహాయం చేయాలని గవర్నర్ విద్యార్థులకు హితవు పలికారు. వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభను కనపర్చి మెడల్స్ సాధించిన విద్యార్థులకు అవార్డులను గవర్నర్ అందజేశారు. గవర్నర్‌ను భారతీయ విద్యాభవన్ యాజమాన్యం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, భారతీయ విద్యా భవన్ చైర్మన్ విశ్వనాథ్ రాజు, అచ్యుతరామరాజు, శ్రీనివాసరాజు, రామరాజు, ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30న జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం గం. 11.00ల నుండి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) కమిటీ సమావేశం నిర్వహించబడునని జిల్లా కలెక్టర్, మెంబర్‌సెక్రటరీ ఆర్ మహేష్ కుమార్ శనివారంలో ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు దిశ కమిటీ అధ్యక్షులైన గంటి హరీష్ మాధుర్ వారి ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ వారి కార్యాలయంలో నిర్వహిస్తారని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ద్వారా అమలు చేయుచున్న పథకాల అభివృద్ధిపై సమీక్ష జరుగుతుందన్నారు. అధ్యక్షుల ప్రతిపాదించు ఇతర అంశాలపైన సభ జరుగుతుందన్నారు. సదరు సమావేశానికి దిశ కమిటీ గౌరవ సభ్యులు, కోనసీమ జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో తప్పక హాజరు కావాలని కలెక్టర్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-రాజమండ్రి: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తూర్పు గోదావరి జిల్లా కమిటీను జిల్లా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా తాటిపాక మధు, అధ్యక్షులుగా సంగిరెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ముత్యాల మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాకి అప్పల రాజు, ఉపాధ్యక్షులుగా దానాల దుర్గమ్మ, బంగారు నాగేశ్వరావు, బంగారు వీర వెంకట గిరిబాబు, కోశాధికారిగా గుడుపు వెంకటగిరి, సహాయ కార్యదర్శులుగా శారద, బాలు, నెడుమిల్లి శ్రీను, 11మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

పోలీస్ శాఖ పనితీరు తెలిపేందుకు అమరవీరుల వారోత్సవాలు దోహదం: ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పోలీస్‌శాఖ పనితీరు గురించి సవివరంగా తెలుసుకునేందుకు ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అమరవీరుల వారోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. జిల్లాలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్పి కిషోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులకు ఎస్పీ స్వయంగా ఆయుధాలు గురించి వివరించారు. ఓపెన్‌హౌస్‌లో పోలీసు జాగిలాల విన్యాసాలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ ఎస్.శేఖర్, ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏఆర్ డిఎస్పీ శ్రీ హరి, ఆర్ఐ పవన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, డిసీఆర్బి ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, ఇన్స్పెక్టర్ ప్రసాద్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, మహిళా ఎస్ఐ కాంతి ప్రియ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

గేదెల కోసం చెరువులో దిగి భార్యాభర్త మృతి

విశాలాంధ్ర -నూజివీడు : గేదెల కోసం చెరువులో దిగి భార్యాభర్తలు మృతి చెందిన ఘటన నూజివీడు మండలం పోతురెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండా రాంబాబు, ప్రశాంతి భార్యాభర్తలు. వీరు గేదెల పోషణ జీవనాధారంగా జీవితం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం గ్రామంలోని కురుదు చెరువులకు గేదెల నీటిని పెట్టేందుకు తోలుకు వెళ్లిన వీరు ఇరువురు చెరువులోకి దిగిన గేదెలు ఎంతసేపటికి పైకి రాక పోవడంతో వాటిని బయటకు తోలుకు వచ్చేందుకు చెరువులోకి దిగి తిరిగి బయటకు రాలేక మృత్యువాత పడ్డారు. వీరు చెరువులో మునిగిపోయిన సమాచారం అందుకున్న గ్రామస్తులు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఇరువురి మృతదేహాలను చెరువు నుండి బయటకు తీశారు.